Reg. No. M. 3152.

# జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4 | నెల్లూరు 24-1-36 శుక్రవారము | సం॥ చందా 3-0-0.

సంచిక 45

## బ్రిటను విదేశ రాజ్యాంగ విధానము

సమితి సంఘ సమావేశము 20 తేదిన జరిగి ఆఫ్రికాలో ఇటలీ సైనికులు అవలంబించుచున్న అమానుష యుద్ధ విధానముల గురించి విచారణ సలుపవలెననియు, యుద్ధమును కొనసాగించుటకై ధనసహాయ మొసగవలెననియు, అబిసీనియావారు సమితి సంఘమునకు పంపిన లేఖలపై చర్చ జరిగెను. ప్రస్తుత పరిస్థితులలో యుద్ధవిధానముల గురించి విచారణ సలుపుటకు ఆఫ్రికాకు విచారణ సంఘమును పంపుట భావ్యముకాదని సమితివారు తీర్మానించిరి. సమితి సంఘమువారు రాజీవిషయమై ఆలోచనలు సలుపుటకు వీలులేదని మరొక తీర్మానము చేయబడెను.

ఆంక్షల విషయమై 18 మంది సభ్యుల ఉపసంఘమువారు తగు చర్య గైకొనవలెనని తీర్మానింపబడెను. ఆంక్షల కార్య సంఘ సమావేశము 22 తేదికి వేయబడెను. కిరసనాయిలు ఆంక్షను సంపూర్ణముగ అమలునందుంచుట సాధ్యమా అను విషయమై విచారణ సలుపుటకు నిపుణులతో కూడిన ప్రత్యేక ఉపసంఘము నియమింప బడునని తెలియుచున్నది.

సమితి నిర్ణయముల నుల్లంఘించిన ఇటలీపట్ల కఠిన చర్యలు అవలంబించి యుద్ధమును త్వరితముగ పరిసమాప్తి గావించుటకు వలయు విధానములను అనుసరించుటకు సమితి ఆలస్యము చేయుట వలన సమితి గౌరవమునకు హానికరము. నానాదేశ వ్యవహారాల్లో బ్రిటను తన ఆధిపత్యానికి వమ్ము రాకుండునటుల ప్రవర్తించుచున్నదే కాని మరి యితర విధంగాకాదని డాక్టరు తారకనాథ్ దాస్‌గారు మాడర్న్ రెవ్యూలో యిటుల వ్రాయుచున్నారు.

గత ఐరోపా యుద్ధానంతరము మధ్యధరాసముద్రము, ఆఫ్రికాలయందు ఫ్రాంసు, ఇటలీల మధ్య వైషమ్యముండినంత వఱకును బ్రిటిషువారు ఇటలీ పక్షముండిరి. తరువాత ఫ్రాంసు, ఇటలీల మధ్య మైత్రి కుదరగా, ఈ యిరువురి కలయిక మధ్యధరా సముద్రమందు బ్రిటిషు వారి ఆధిక్యతకు భంగకరముగ నుండునని, యీ మైత్రిని భగ్నమొనర్చ బ్రిటను పూనెను. స్ట్రేసా ఒడంబడిక ప్రకారము బ్రిటను, ఫ్రాన్సు, ఇటలీదేశములు జర్మనీ పట్ల నొకటిగ నుండవలెనని యుండగా బ్రిటను జర్మనీతో నొక ఒడంబడిక గావించెను. దీని ప్రకారము ఫ్రాన్సు, రషియా నావికాబలమును ఎదిరించగలంతటి నావికాదళమును జర్మనీ వృద్ధి చేసుకొనుటకు బ్రిటను అంగీకరించెను. తరువాత బ్రిటను, ఇటలీ దేశములలో నొక దానితో మాత్రమే మైత్రి కలిగి వుండవలెనని బ్రిటను ఫ్రాన్సుకు తెలిపెను. జర్మనికి విరుద్ధముగ ఫ్రాన్సు బ్రిటను సహాయ మపేక్షించేయెడల ఇటలీ అబిసీనియా యుద్ధంలో ఫ్రాన్సు బ్రిటను పక్షము వహింపవలెనని బ్రిటను స్పష్టపరచెను. బ్రిటను మైత్రిని పోగొట్టుకొన సాహసించలేక, ఫ్రాన్సు బ్రిటనుతో చేరెను. (2) బ్రిటనుకు అంగీకారమగు పద్ధతిని జర్మని అంగీకరింపవలెనని బ్రిటను కోరుచున్నది. లేనిచో ఫ్రాంసు రషియాల సహాయముతో నానాజాతి సమితిద్వారా జర్మనీ నిర్బంధింపబడునని తెలుపబడెను. బ్రిటను ఫ్రాన్సు, రష్యా దేశాలు జర్మనీమీదికి రావడానికి బ్రిటను తోడ్పడకుండినచో, బ్రిటను పక్షను చేరటకు జర్మనీ రాజ్యతంత్రజ్ఞులు వుద్దేశించియున్నారు. (3) జపాను విజృంభణ బ్రిటను యిష్టములేక పోయినను ప్రాశ్చాత్య దేశాల్లో బ్రిటను వారి ఆశయాలతో జపాను జోక్యం కలిగించుకొనక పోయినచో జపానుకు రష్యా, యునైటెడ్ స్టేట్స్ దేశాలకు మధ్యగల వ్యవహారాల్లో జపానుకు బ్రిటను చేయూతనిచ్చుచున్నది. నావికాదళ విషయములోగాని, చైనా విషయములోగాని అమెరికా - జపాను సంఘర్షణ మేర్పడినయెడల, బ్రిటను మధ్యవర్తిగనుండి, ఆశియాదేశాలలో తన ఆధిక్యతను కాపాడుకొనుటకై యిరువురి సహాయమును పొందును. చైనా జపాను వైషమ్యములు బ్రిటనుకు లాభకరముగ నున్నవి. ఎందుకనగా చైనా జపాను రెండు దేశాలు బ్రిటను సహాయ మపేక్షించును. జపాను, రష్యామధ్య వైషమ్యములున్న యీ రెండు దేశాల కలసి ఆశియాలో బ్రిటను మీదికి వచ్చునను భయముండదు. ఇందువలన బ్రిటను ఆధిక్యత ఎక్కువగును.

బ్రిటను తన సైనిక, నావిక, వాయు విమాన దళములను వృద్ధిచేసుకొన దలంచియున్నది. ఎటులైనను మధ్యధరాసముద్రంలో తన ఆధిక్యతను నిలబెట్టుకొన నిశ్చయించినది. ఇందులకు ఫ్రాంసు, ఇటలీదేశాలు తన పక్షము వహించక పోయినచో, బ్రిటను జర్మనీతో కలవనవ్వను. ఆజిప్టులో తన బలాన్ని వృద్ధి చేసుకోడానికిన్ని, ఇటలీ వారి దాడి నరికట్టడానికిన్ని, మధ్యధరా సముద్రంలో మాల్టానుండి, అలెగ్జాండ్రియాకు బ్రిటను తన నావికాకేంద్రమును మార్చెను. మధ్యధరాసముద్రంలో బ్రిటను తన ఆధిక్యతను నిలబెట్టుకొనుటకు ఫ్రాంసు, ఇటలీ సహాయము గాని లేక ఫ్రాంసు సహాయము గాని పొందగలిగినచో సోవియట్ రష్యా, జర్మనీ దేశాల విజృంభణ బ్రిటను ఆశయములకు ప్రతికూలము గనుక, ఆదేశాలను అణగద్రొక్కుటకై యితర దేశాలను ప్రోత్సాహించ బ్రిటను తలంచును. ప్రథమమున జర్మనీ, పోలండు, జపానువారి కలయికతో రష్యాను పడగొట్టుటకై యత్నించును. రష్యాపతనము జరిగిన తరువాత జర్మనీని అణగగొట్టుటకై బ్రిటను యత్నించును. ఆఖరున బ్రిటను జపానుల మధ్య చైనా, పాశ్చాత్య ఆశియా సమస్యలలో వ్యాపార, ఆర్థిక, రాజకీయ సమస్యలలో వైషమ్యములు కలుగును. జపాను తన గోతిని తానే త్రవ్వుకొను విధమున బ్రిటను ప్రవర్తించుచున్నది. నేడు ఐరోపా, మధ్యధరాసముద్రం సమస్యలలో బ్రిటను తగుల్కొని యుండుట చేత, మంచూరియా, ఉత్తరచైనా దేశాల్లో జపాన్ విజృంభణను బ్రిటను గట్టిగా ఆక్షేపించుటలేదు. జపానువారు బ్రిటిషువారికి అపాయకరముగ నుండినచో మెడిటరేనియన్ సముద్రంలో బ్రిటను ఆధిక్యత నిలుపుకొని, ఐరోపా పరిస్థితులు చక్కబడిన తరువాత, యునైటెడ్ స్టేట్సు, చైనా, నానాజాతి సమితి, సోవియట్ రష్యా, ఇండియాల సహాయముతో జపానును పడగొట్టడానికై పూనుకొనును. ఐరోపాలో బ్రిటనుకు విరోధులు ఎక్కువైతే జపానుతో మైత్రి చేసుకొనును.

ప్రథమము నుండియు ఆంక్షలకు బ్రిటిషువారు విముఖులుగ నుండినను ఇటలీపట్ల ఆంక్షలను ప్రయోగించుటకు బ్రిటను ఒప్పుకొనుటకు కారణము లేకపోలేదు. బ్రిటను పార్లమెంటు ఎన్నికలలో టోరీపక్షమువారు సమితి గౌరవమును నిలుపవలయుననియు, ఇందులకై

(మిగిలిన కథ 8-వ పేజి 1-వ కాలములో చూడుడు)

పాకల — పూళ్లపాలెం — బింగినపల్లె

## పంచాయతీ బోర్డు ప్రహసనము

పాకల- పూళ్లపాలెం- లకు రెవిన్యూ గ్రామముగా వుంటూవున్నవి. బింగినపల్లె గ్రామము ప్రత్యేకముగా వున్నది. పాకల పూళ్లపాలెం గ్రామములకు 7000 జనసంఖ్యయున్నూ రు 11000 లు రెవిన్యూ శిస్తు, బింగినపల్లె గ్రామము 3000 జనసంఖ్యయు రు 6000 లు రెవిన్యూశిస్తు కలిగియుండగా పాకల, పూళ్లపాలెం, బింగినపల్లె గ్రామములు కల్పుకొని తే 6-1-1936ది పూళ్లపాలెంలో నెల్లూరుజిల్లా శ్రీపంచాయితీబోర్డు యలక్షన్ ఆఫీసరువారు పంచాయితీబోర్డు యలక్షన్ జరుపుటకు పూళ్లపాలెం నివాసియగు యం. ఎ. అబ్బాయి నాయుడుగారి కొట్టులో పగలు పన్నెండు గంటలకు వాయిదాగానున్నూ శ్రీ యలక్షన్ ఆఫీసరు గారున్నూ నాయుడుగారి నివాసమునకు సమీపముగావుండు వారి వుప్పుకొట్టులో చేరినారు యలక్షన్ విషయమయి బింగినపల్లె గ్రామములో తే 2-1-1936 వ ప్రకటించిన ప్రకారం బింగినపల్లె వోటరులగు నేనును మరి కొంతమందియు, పాకల వోటరగు భూమారు అచ్చిరెడ్డిగారును మరి కొంతమందియు యలక్షన్ విషయమయి ఆక్షేపించుటకు శ్రీ యలక్షన్ ఆఫీసరువారి నిమిత్తము నాయుడుగారి వుప్పుకొట్టుకు సమీపములో వున్న బోర్డు స్కూలువద్ద కనిపెట్టుకొనియుండగా నెల్లూరుజిల్లా జస్టీసుపార్టీ నాయకులలో నొకరగు యం. ఏ. అబ్బాయి నాయుడుగారి నాయకత్వము క్రింద వారి వుప్పుకొట్టులో వారికి అనుకూలురగు వారిసోదర మిత్ర బృందమును మెంబర్లుగా నిర్ణయించుచున్నట్లు మాకు తెలిసి నేనున్నూ భూమారు అచ్చిరెడ్డి గారున్నూ అచ్చటకువెళ్లి ఎలెక్షన్ జరుపుట అన్యాయమనియు చట్ట విరుద్ధమనియు యిందునుగురించి ఆక్షేపణ పిటీషనులు వున్నవని శ్రీ ఎలక్షన్ ఆఫీసరు వారికి చెప్పుకొనగా నాయుడుగారి సమక్షమునే ఆర్జీలు తీసుకొని మాకు సరియగు సమాధానము చెప్పకనే ఎలెక్షన్ జరిపినారు. ఎలెక్షన్ అసమ్మతిగా పాకాల, బింగినపల్లె, వోటరులు రాకపోవడము సంతసించతగిన విషయము. పాకల బింగినపల్లె పూళ్లపాలెం పంచాయితీబోర్డు చట్టప్రకారం ఎలెక్షన్ జరిగివుండలేదు. అవగా లోకల్ బోర్డు ఆక్టుప్రకారం 2500 జనసంఖ్య గల గ్రామమునకు ప్రత్యేక పంచాయితీబోర్డు యివ్వవలసివుండగా ముందు జరుగబోవు డిస్ట్రిక్టు బోర్డు ఎలక్షన్లలో జస్టీసుపార్టి వారి స్వలాభము కొరకు యీవిధముగా తంత్రముగా ప్రజలకు నష్టము కలుగులాగున రహస్యముగా ఎలెక్షన్ యేర్పాట్లు చేయుట ఓటరులు గమనింపతగిన విషయము. ఎలక్షన్ జరుగుటకు ముందుగానే ఎలెక్షన్ జరుపుట చట్ట విరుద్ధమనియు బింగినపల్లె పాకల, గ్రామములకు వేరు వేరు పంచాయితీ బోర్డుల స్థాపించుట న్యాయమనియు శ్రీ లోకల్ బోర్డు యిన్‌స్పెక్టరు వారికిన్ని ఆర్జీలు పంపుకొనియున్నాము. అప్రకారం జరుగవలెనని ఏకసభ్యు కృషిసలిపి యీ జిల్లా జస్టీసుపార్టీ నాయకులలో నొకరగు నాయుడుగారికి విశ్రాంతి కలుగ చేయుదురని నమ్ముచున్నాము.

బింగినపల్లె ఓటరు.

---

### బంగారు ఎగుమతి

19 తేదితో అంతమగు వారమున బొంబాయి నుండి రు 76,84,026 లు విలువగల బంగారము ఎగుమతి అయినది.

---

## బిట్రగుంటకోర్టు

బిట్రగుంట రైల్వేస్టేషనునుండి పాతబిట్రగుంట 3 మైళ్లదూరమున్నది. ఇచ్చట మైలురాళ్లవరకు [illegible] కట్టవలెనని [illegible] ప్రతిష్ఠ [illegible] బిట్రగుంట కొండపైన గొప్ప దేవాలయమున్నది. బ్రహ్మోత్సవముకు లక్షలాది ప్రజలు వచ్చుచు నిరంతరము హాస్పిటల్ [illegible] కలుగక [illegible] గ్రామాంతరములనుండి బిట్రగుంటకు వచ్చి [illegible]. మా శ్రీ [illegible] కడమాలతలపాడు ప్రస్తుతము మున్సిపల్ [illegible] యిరుగుపొరుగు [illegible] ఓట్లు తీసుకొనిరి [illegible] కోర్టు జమీందారుల పరిపాలన యింతకంటే తేటగా ఎటుండగలదు.

ఇంతటనైనా మాకోర్టు స్థితిగతులు కన్నెత్తి వారి పరిపాలను [illegible] చేయింతురని కోరుచున్నాము. ఈమారైనను ప్రజా నిరతులను బోర్డుకుపంపుమని ఓటర్లను హెచ్చరించుచున్నాను.

—బిట్రగుంటవాసి.

---

## ఝూబువా సంస్థానము

పరిపాలన పట్ల రైతులకు అవిశ్వాసము లేకుండుట.

---

ఝూబువా సంస్థానములో వ్యవసాయదారుల అసంతుష్టి ప్రబలియుండెను. ఆ సంస్థాన పాలనా సంఘమువారు ఒక ఆర్డినెన్సు సృష్టించుటచేత రైతుల అసంతుష్టి తీవ్రముగ రూపుదాల్చినది.

### ఆర్డినెన్సుయొక్క సారాంశము.

ఇండ్లా పట్టణములో కొందరు వ్యక్తులు, అసంతుష్టి వ్యాపకమునకును, వార్తాలేఖలను జరిపించుటకును, వ్యవసాయదారుల సరుకుల విక్రయములకు పలువిధముల నాటంకముల నేర్పరచుటకును సంస్థానపాలనా సంఘము పట్ల ప్రజలలో ప్రతికూల భావములను వ్యాప్తిచేయుటకును, నడుము కట్టుచున్నందున, నైపములు చేయువారుగాని, చేయబూనువారుగాని ఒక నెల విడికైదునకు, లేక 500 జుల్మానాకు, లేక ఆరెండు శిక్షలకు పాత్రులగుదురని ఆ ఆర్డినెన్సు ప్రకటించుచున్నది.

పై ఉత్తరువుల ననుసరించి చాలమంది అరెస్టు చేయబడిరి. సంస్థాన ప్రభుత్వమువారి నిర్దాక్షిణ్యమగు వైఖరిని ఖండించి తండ్ల వాణిజ్యసంఘము అక్రమమైనదని ప్రకటించబడెను.

సంస్థాన ప్రజలయొక్క మహాసభాధికారులు ఝూబువాలోని యిటీవలి పరిస్థితుల వికాసములను గూర్చి రాజప్రతినిధిగారికి తెలియజేయుచు, ఈ విషయములో జోక్యము చేసుకొనవలెనని ప్రార్థించిరి.

---

### రష్యాలో విజ్ఞానాభివృద్ధి.

విజ్ఞానమును పెంపొందించుటకై సంగీత సాహిత్యము, శిల్పము, చిత్రలేఖనము, నాట్య [illegible], ఫిల్ము నాటకము, ప్రత్యేకకళలు [illegible] వానిని నాటకశాలలు, పాఠశాలలు, [illegible] నట్లు చేయుటకు, వీనివల్ల అఖిల [illegible] సంఘములయొక్క కార్యనిర్వాహకుల ఆధికారము క్రిందకు తెచ్చి కేంద్రీకరించుటకును, [illegible] ముల ఆయా కళలవల్ల యింకను హెచ్చుగ పెంపొందజేయుటకును, ఆ అఖిల చిత్రకళల యూనియన్ కమిటీని [illegible] సంఘమునకు లోకకళలయందు కార్మికుల కేంద్ర కార్య నిర్వాహకవర్గము నిశ్చయించినది.


త్వరలో త్వరలో వెలువడుచున్నది.

ఒరియంటల్ క్లాసికల్ టాకీసువారి

**భక్త కబీరు**

ముఖ్య పాత్రధారులు:

కబీరు ... ఘంటసాల రాధాకృష్ణయ్య
భాగీమలు ... నారాయణ బాబు (కవితానమ్మతి)
సీతారా ... పార్వతిభాయి

యింకను ప్రసిద్ధ నటశేఖరులు పాల్గొనియున్నారు. ప్రసిద్ధిగాంచిన R. C. A. ఫోటోఫోనుపై తీయబడినది.

For Booking:—
INDIA COMMERCIAL SYNDICATE,
47, Ezra St, Calcutta.

**కొత్తపుస్తకము తగ్గింపుధర**

భగవద్గీతోపాసకులకు అమూల్యతరుణము.

చిన్నకోట వెంకటరత్నం శర్మగారు వ్రాసిన


**భగవద్గీత - బైబిలు - కొరాను**

అను కొత్త పుస్తకమును, క్యాలికో బైండు రు. 2—0—0 లకు అమ్మబడును అసలు రు. 3—0—0.

50 ప్రతులు మాత్రమే

పోస్టు ప్రత్యేకము:—
ప్రభాత ముద్రణాలయము,
నెల్లూరు.

**స్టౌ బీడి**




ఒకసారి పీల్చి పొగ రుచియందలి సువాసన గమనింపుడు

**బ్రాహ్మీ ఆమలక తైలము**

మానసిక, శిరోవ్యాధుల మంత్రమువలె నశింపచేసి నేత్రములకు చక్కని హితమును బుద్ధికి చురుకుదనమును ప్రసాదించును 4 ఔన్సుల వెల 1-4 12 అణాలు [illegible] సమస్త శిరోరోగముల నివారించి మంచి బలమును, [illegible] ప్రసాదించును. డబ్బీ వెల రు 1—4—0 2 డబ్బీలు [illegible]. [illegible] డబ్బీ 8 అణాలు [illegible]

ప్రజా మిత్ర ఆయుర్వేద ఫార్మసి,
చంద్రలాయ, [illegible], గుంటూరు

# ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు
# స్త్రీల సత్యాగ్రహ చరిత్ర.

పొణకా కనకమ్మగారు,
ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మగారు.

దేశమంతట సత్యంత జయప్రదముగా జరుపబడిన కాంగ్రెసు స్వర్ణోత్సవ సమయానికి డాక్టరు పట్టాభిగారు అనుపూర్విగ రచించిన కాంగ్రెసు చరిత్ర వెలబడినది. సుమారు 15 సం॥ లనుండి ప్రాముఖ్యము, ఔన్నత్యము నందుచున్న కాంగ్రెసులో స్త్రీల చరిత్రకూడా ఆ నాటినుండియే, ప్రాధాన్యత వహించినది. అధ్యాత్మికముగాగాని, రాజకీయముగా గాని ఏదేశము ఏకాలంలోను సర్వోన్నత్యస్థితి నందినదిలేదు. భారతదేశము సర్వోత్కృష్టస్థితి యందున్న నాడును ఆత్మ విస్మృతిలోనున్న నేడును గూడ అట్టిస్థితి స్త్రీలకు కలుగుచునే యున్నది. ఆవిధముగా సాధ్వీమతల్లుల, వీరనారీ శిరోమణుల దివ్యచరిత్రలు వేద పురాణేతిహాస చరిత్రములలోనేగాక ప్రత్యేకముగగూడ, పలువిధముల కీర్తింపబడుచు భారత దివ్యతారాపథంలో ధృవతారవలె ప్రకాశిస్తున్నవి. దేశాలయొక్కగాని సంఘాలయొక్కగాని చరిత్రలు ప్రత్యేకము ప్రతిష్ఠింప బడడంలో ఒకవిధమైన ఆకర్షణ, ఉత్తేజము, ప్రోత్సాహము నున్నదనుటః నిస్సంశయము. అది ఆయాదేశ సంఘ వ్యక్తుల ఉన్నతాదర్శ సేవాత్యాగముల ననుసరించే యుంటుదనుకొనండి. ఆ ఉద్దేశ్యంతోనే మహాపురుషుల దివ్యచరిత్రలు ప్రత్యేకముగా కూడ నిర్మింపబడినవి. పల్నాడు, బొబ్బిలి వీరగాథలు పలువిధాల కీర్తింపబడుచున్నా, ఆ మాంచాల మల్లమాదేవుల ధీరకథనములు ప్రత్యేకంగా ప్రదర్శింపబడడంలో గర్భీభూతమైన యొక యమోఘ దివ్యశక్తి ప్రజ్వరిల్లుతున్నది ఈ ఉత్తమా దర్శములతో స్త్రీల, కాంగ్రెసు సత్యాగ్రహ చరిత్రలను ప్రత్యేకంగా రచించడం, దేశాభిమానానికి శ్రేయానికి మిక్కిలి ప్రోత్సాహకరమని భావికర్తవ్యసాధనాని కత్యంత సహాయకారియని భావించి చరిత్ర వ్రాయ సమకట్టినాము. రాష్ట్రీ జిల్లావారిగా రచింపబడు కాంగ్రెసు చరిత్రలో స్త్రీల చరిత్రలు వివరింపబడినా, అది బహుళమైన చరిత్రను స్వీకరింపవలసిన దవడంచేత స్త్రీలచరిత్ర సమగ్రంగా ప్రతిష్ఠించడానికి అవకాశం చాలదు. వివిధదేశాలవారు ఆయానాటి స్త్రీ ఉద్యమాన్ని, చరిత్రలను ప్రకటిస్తూనే యున్నారు. రామాయణంలో ఆనాటి భారత ధర్మ స్వరూపము ప్రవర్తితమైనట్లు సీతాదేవిలో నారతాదర్శ స్త్రీ స్వరూపము మూర్తీభవించియుంటున్నది. కీర్తిశేషురాలైన శ్రీ భండారు అచ్చమాంబగారు ఈ మహోద్దేశ్యంతోనే అబలా సచ్చరిత్ర రత్నమాలను రచించినారు. చారిత్రిక స్త్రీలను శాశ్వతంగా దృక్పథంలో నిల్పినారు. స్వాతంత్ర్య కాంక్ష, ఆత్మోత్తేజనముల కంకురంవైచిన ఆసాధ్వీమణి ఆశయాలు సార్థకములగుచున్నవి. కాన దేశస్వాతంత్ర్యం కోసరం మహోన్నత సేవాత్యాగము లొనర్చిన ఆంధ్రస్త్రీల సత్యాగ్రహ చరిత్ర సమగ్రంగా రచింపడం అత్యావసరమని పూనుకొన్నాము. కేవలము సత్యాగ్రహ చరిత్రయేగాదు. ఎవరికినేమీ ప్రబోధములేని రోజుల్లో 1920 సం నుండి, నడుముగట్టి కార్యరంగాని కురికి అత్యంత సేవాత్యాగము లొనర్చినస్త్రీల ఆనాటి కాంగ్రెసు చరిత్రమునుండి ఉదాహృతం. అదియే దీనికి పునాది గాన ఈ 15 సం॥ చరిత్రము రచింపబడును. జైళ్ళకు వెళ్ళినవారే గాక పికెటింగు స్వదేశీప్రచారం మొదలైన అన్నివిధాల కాంగ్రెసు సేవ జేసినవారి విషయాలు చేర్చబడతవి ఫోటోలతోసహా. కావున అత్యవసరమైన ఈ సముద్యమానికి సోదరీమణులందరు సర్వదా చేయూతనిచ్చి తోడ్పడగలందులకు ప్రార్థించుచున్నాము. స్వయముగా వ్రాసిన చరిత్రలే పూర్తిగా నుండును గాన ఆత్మోత్కర్ష యగునేమో యని శంకించక రాష్ట్రమునందలి సోదరీమణులంతా టూకిగా (విషయము మాత్రమే ప్రాధాన్యముగ) తమ తమ చరిత్రలను, మిత్రుల చరిత్రలను వ్రాసి పంపించ ప్రార్థించుచున్నాము విద్యార్థినీ లీవిషయముతో తమ మిత్రుల చరిత్రలు, ఛాయపటములను సేకరించి పంపడానికి శ్రద్ధవహించవలెను ఆయాజిల్లా సంఘాల వారు కూడ ఇందుకు తోడ్పడగోరుతాము కాంగ్రెసు సత్యాగ్రహ చరిత్ర సంపూర్ణముగా ప్రచురింపనే నేనాడో తీర్మానించినవి. జిల్లా సంఘాలు రాష్ట్రసంఘము కొన్ని జిల్లాలవారు అది స్వర్ణోత్సవ సమయానికి ప్రచురించ సూచించారు. కాని ఒక్క జిల్లాచరిత్ర సమగ్రంగా నుదహరింప బడలేదు. అట్లా అస్తవ్యస్తం కాకుండా సంపూర్ణచరిత్ర శాశ్వతంగా నిర్మింపబడుటకు సర్వవిధాల తోడ్పడ ప్రార్థన. చరిత్రలు ఉత్తర ప్రత్యుత్తరాలు పంపువారు శ్రీ పొణకా కనకమ్మ ఆచారివీధి, నెల్లూరు అనిగాని శ్రీ ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, నరసాపురం, ప. గోదావరిజిల్లా అనిగాని వ్రాయగోరెదము. పెద్దలు, సోదరీలు, యువకులు, మా యుద్యమాన్ని ఆశీర్వదించి అభిమానించి ప్రోత్సహించవలెనని ప్రార్థిస్తూన్నాము.


# ది స్టార్ ఆఫ్ ఇండియా

ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

8, రంటుదాసువీధి, మదరాసు

అభివృద్ధి

| | | |
|---|---|---|
| చేసినవ్యాపారము | రు. | 27,00,000 |
| పూర్తిచేసిన వ్యాపారము ... | ,, | 20,00,000 |
| దాదాపు ఆస్తులు ... | ,, | 2,00,000 |
| గవర్నమెంటు హామీలపెట్టుబడి | ,, | 95,000 |
| చెల్లించిన క్లయుములు (ఇండస్ట్రియల్) స్కీములు. | ,, | 2,50,000 |

"కంపెనీ నిర్వహణ చాకచక్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు" అని ఆక్చ్యుయరీ కె. బి. మాధవగారు ప్రశంసించి యున్నారు.

ధారాళమైన కమీషను వేతనముపై పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

యమ్. యస్. ఆర్. ఎ. గుప్త,
మేనేజింగు ఏజంటు

బట్టల లివర్&స్ప్లీన్ వ్యాధులను
పండిత డి. గోపాలాచార్యుల వారి
# బాలభాస్కర
ఆయుర్వేదాశ్రమము, మదరాసు.

నకలు మందులను చూచి మోసపోకుడు.
40 సం॥లుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధసాధని.

# అమృతాంజనము




అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును. జలుబు పోటులను బాపును ... నొప్పుల ... కొలిపి ... కలిగించును.

అమృతాంజనము డిపో,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.

## దివి తాలూకా జమీన్ రైతు సంఘము

### తే 16 ది సభలో గావింపబడిన తీర్మానములు

(స్వకీయ విలేఖరి.)

తే 16 దిన చల్లపల్లి గోపాల్ పండు సత్రంలో శ్రీయుత కామినేని వెంకటప్పయ్యగారి అధ్యక్షతను కార్యనిర్వాహక వర్గమువారు సమావేశమై దిగువ తీర్మానములను కావించిరి.

(1) కృష్ణా యీస్టుర్న్ కెనాల్ క్రింద నూతనముగా ఆయకట్టులో చేర్చబడు భూములకు ఇరిగేషన్ కింద తీరువాలను ప్రభుత్వమువారు రద్దు చేయవలెననియు (2) దివి తాలూకా అగ్రికల్చరల్ డిప్యూటీ డిమాన్‌స్ట్రేటరు గారు సంచారము చేసి రైతులకు వ్యవసాయక సలహాల నొసంగవలెననియు, (3) కోసూరి వెంకట కృష్ణయ్య గారి అకాల మరణమునకు వారికుటుంబమునకు సానుభూతి చూపుటయు (4) పొగాకు బిల్లును నిరసించుటయును తీర్మానములు గావింపబడినవి.

రైతులకు వ్యవసాయక సలహాల నిచ్చుటకై ఫిబ్రవరి మొదటివారంలో సంచారము ప్రారంభించి పర్యటన జేయుటకై కొల్లి శేషయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, కొక్రపాటి రాజేశ్వరరావు, కామినేని వెంకటప్పయ్య, గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, కావూరి కోదండరామయ్య, కర్రా వెంకటేశ్వరరావు, చంద్ర గురవయ్య గారలు, ఎన్నుకొనబడిరి.


## భక్త కబీరు తెలుగుటాకీ

### ఇపుడు ప్రదర్శనమునకు సిద్ధముగానుండుట

భక్తకబీరు అను తెలుగు టాకీ యిపుడు ప్రదర్శింపబడుటకు సిద్ధముగా నున్నది. ఇండియాలో అన్ని పట్టణములలోను ఏకకాలమునందే ప్రదర్శింప బడును. ఇది విద్యార్థులకు సామాన్య ప్రజలకును గూడ చాల ఆకర్షణముగ నుండుటకు తగినరీతి తయారు చేయబడెను.

కబీరు చరిత్ర అందరికిని తెలిసినదే యున్నది. కామక్రోధాది నీచభావముల నడచివేసి భక్తిజ్ఞాన వైరాగ్య యుక్తయోగిగా కబీరు ఎట్లు ఎదురొనుటకే అతడు నిరంతరము ప్రయత్నించెను. పాపకృత్యములకు పరాజయమును పుణ్యకార్యములకు విజయమును యీ చరిత్రలో విశదమగును. మహాత్ములైనవారు సాధుసేవ కొరకై తన పుత్రుని శిరముచేయుటకు వెనుదీయలేదు. పరమపవిత్రమగు వారణాసీ నగరము కబీరుదాసుకు నివాసస్థలముగా నుండెను. ఆ నగరముయొక్క పవిత్రమగు వైభవము మిక్కిలి స్పష్టముగ నీటాకీలో కనుపరుపబడెనని ఇండియా కర్మాగారు తెలుపుచున్నారు.


### 1935 ఫోర్డు V. 8 కారులు, ట్రక్కులు.



నవీన పద్ధతులతో అమర్చబడి, తక్కువ ఖర్చుతో పరుగెత్తు ఫోర్డు V. 8. మోటారు కారులనుకొని లాభము పొందుడు.

నెల్లూరు ఏజెంట్లు:—ఎ. రాఘవయ్య అండ్ సన్స్, ట్రంకు రోడ్డు, నెల్లూరు.

### చీనీ నిమ్మ మొలకలు

మూడు సంవత్సరముల వయస్సుగలవి చీనీ, మంచినిమ్మ మొలకలు వెంకటగిరి తాలూకా తీర్థంపాటు గ్రామమునుంచి సప్లయి చేయబడును. నెల్లూరులో బస్సు స్టాండు దగ్గర క్రింది రేట్లకు డెలివరి చేయబడును. కావలసినవారు జమీన్ రైతు ప్రెస్, మేనేజరు, నెల్లూరు అడ్రసుకు వ్రాయవలెను.

చీని లేక గజనిమ్మ మొలక 1 కి రు 0—6—6.
మంచినిమ్మ మొలక 1 కి ... 0—5—0.

పెట్లూరు గోవిందురెడ్డి.




త్వరలో ప్రదర్శింపబడును.

ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

(క్రొత్త హాలులో)

మధన్ థియేటర్సు, లిమిటెడ్, కలకత్తా, వారిచే తయారుచేయబడిన

నూతన తెలుగులో మాట్లాడే ఫిలిం

### రాణి ప్రమీల
లేక
ప్రమీలార్జునీయం

తేదీకై ఎదురుచూడుడు.

పవిత్రకరమైన పాండవుల చరిత్ర = స్త్రీల పరిపాలనా వైభవములను సాహస సద్గుణములను బోధపరచు సత్య దేశీయ చరిత్ర—విద్యనేర్చిన స్త్రీలు పురుషుల కెంతమాత్రమును తీసిపోరను నీతిని బోధించు నిజదృశ్యము .. మనోహరములగు మాటలు — పాటలు — ఆబాల గోపాల మానందింప దగినది. ఆనందదాయకము.

ఇందు దివ్య భవనములు తమాషా ఛాయాచిత్రములు (ట్రిక్ సీనులు,) ఋషీమునుల గుర్రపు స్వారులు, మనోజ్ఞములగు తగిన యలంకార వైభవములు అసమానములు. కని, విని ధన్యులు కండు!

*Manager, The New Talkies.*



## పానగల్ ఎస్టేటు

కోరు మాగాణి భూములు

(ఒక విలేఖరి.)

పానగల్ ఎస్టేటు అంజమేడు గ్రామమున కోరు మాగాణికలదు. ఎస్టేటువారు పకాలము నకు వచ్చి కోతలు, నూర్పిళ్లు వగైరాలు పకాల మునకు జరిపించడము లేదనియు, వారు వచ్చు వరకు కనిపెట్టుకొని యుండవలెనని వచ్చుటచే ఫలితం నష్టపడుచున్నదనియు, కోతలు తర్వాత నెలలపర్యంతము పిమ్మట నూర్పిడికి వచ్చుటచేత చోరులబాధ యెక్కువగా నున్నదనియు, కోతలు జరిగిన తరువాత ధాన్యం పంపకం జరిగి ఎస్టేటు వాకట్లు ధాన్యమును యింటికి తీసుకొని పోవచ్చు నని రైతులకు వుత్తర్వు యివ్వవలెను షుమారు నాల్గు మాసములైనను పట్టుచున్నదనియు రైతులు యింటికిచేరు ధాన్యం గిట్టుబాటు కాక ఋణగ్రస్తులై యున్నారనియు, అందువలన నవ గ్ర్మెంటువారి గ్రామాలతోపాటు రోఖశిస్తులు యేర్పాటు చేయించవలయుననియు, యిందును గురించి 7-12-35 తేదిన చంద్రగిరి డిప్టికలెక్టరు వారికి ఒక అర్జీ యిచ్చుకొనబడి యున్నదనియు, పట్టాయిచ్చి షుమారు 30 సంగ లు అయినదనియు, యిటీవల ఆ కోర మార్పులు జరిగి యెటువంటి స్వాధీనంలో యేయే భూములు వుం డేది తెలియని కారణంచేత చాలా చిక్కులుగా వున్నదనియు, కాన వారి వారి అనుభవప్రకారం రైతులకు పట్టాలుతయారు చేయించి 31-3-36 ది లోపల యివ్వించవలెననియు, యీ నెల 26-1-36 తేదిలోపల ఎస్టేటువారు వగ్గ తీసుకొనని ఎడల మహానాలు కోరవృద్ధి జరిగించెదమనియు రైతు లు చిత్తూరు జిల్లాకలెక్టరు గారికి అర్జీ పంపుకొనిరి.

---

## గంజాం జిల్లా వ్యవసాయ ప్రదర్శనము

ఈ నెల 18, 19, 20 తేదులలో గంజాం జిల్లా వ్యవసాయ శాఖవారి యాజమాన్యమున వ్యవసాయ ప్రదర్శనము పరపన్న పేట తహశీలు దారు ఆఫీసు ఆవరణంలో జరిగెను. శ్రీ కాకుళం సబ్ కలెక్టరుగారు ప్రారంభోత్సవము జరిపిరి.

---


ఆంధ్రలోకమునకు ముదముగూర్ప త్వరలో వెలువడనున్నది.

# లక్ష్మి పిలిమ్సువారి

# ద్రౌపతి మానసంరక్షణము

ప్రఖ్యాతిగాంచిన బొంబాయి ఫిలింసిటీ స్టూడియోలో అత్యద్భుతమైన సెటింగులతో తయారగుచున్నది.

తెలుగుటాకి 'ప్రపంచమునకు తలమానిక'మనగు దీనియందలి నటీనటులు!!

అఖిలభారత నటకావతంసమని శ్రీ రవీంద్రనాథకవి మహాశయునిచే పేర్కొనబడిన

నాట్యకళాప్రపూర్ణ బళ్లారి. టి. రాఘవాచార్యులవారు

నటకులు.

మాధవపెద్ది వెంకట్రామయ్యగారు
వైతా గోపాలంగారు
వి. వి. సుబ్బయ్యగారు
బందావనక మండరేశ్వర రావుగారు
పారుపల్లి సుబ్బారావుగారు
డాక్టరు. సివరామ కృష్ణయ్యగారు
యస్. రంగస్వామి అయ్యంగారు (బెంగుళూరు)
కె. హెచ్. దాస్ చౌదరిగారు
మంత్రివాది శేషయ్యగారు
నందా మార్కండేయ శర్మగారు
జొన్నవిత్తుల సత్యనారాయణగారు
చలపతిరావు బి. ఏ.
సుబ్రమణ్యం
టి. సుబ్రమణ్యం
యం. రాజారావు



శ్రీమతి పద్మావతిగారు
,, సీతాదేవిగారు
మిస్. సురభి కమలాబాయి (బొంబాయి)
,, లీలాబాయి
,, శ్రీహరి
, సుభద్ర
,, వెంకటలక్ష్మి మొదలగు నటీమణులు.

ఎ. టి. రామానుజులు (గాత్రము)
గున్నయ్య (వయొలిన్)
నారాయణ (తబ్లా)

For Booking Apply to:—

Lakshmi Films Ltd.,
*3/7 Thata Muthiappan Street,*
**G. T. Madras.**



## పల్నాస్పెషలిష్టు సి.ఎ.కె.బార్యాగారి ధాతుబలాశ్రీ తాపగళ రిజిష్టరు మందులు.



ధాతుబల్:—శరీర పటుత్వమును, ఇంద్రియ ఉత్సాహశక్తిని కలిగించును.
8 ఔన్సుల సీసా రు 1—8—0.

తాపగళ్:— (రిజిష్టరు) జ్వరములను త్వరలో కుదుర్చుటయందు అమోఘమైనది.
30 మాత్రలుంసీసా రు 1—4—0

శూల గజకేసరి:— (రిజిష్టర్డు) శీఘ్రములగు కడుపునొప్పులచే కృశించువార లకు గ్రామాలలో అద్భుతము చేయును.
30 మాత్రల సీసా రు 2—11—0.

డి. తిరుమల ఆయుర్వేదిక్ ఫార్మసీ,
చిలకపాడు, ముప్పాళ్ల పోస్టు, గుంటూరు జిల్లా.



## అత్యాశ్చర్యకుష్ఠరోగనిర్మూలిని. (రిజిష్టర్డు)

గుణమును తెలపని యెడల రు 1000లు బహుమానము. 20 సంవత్సరముల యొక్క ప్రత్యేక. 18 రకముల కుష్ఠులు, బొల్లి సర్వ చర్మవ్యాధులు, యేస్థితిలో యెంత కాలమునుండి శిక్షించియున్నను గ్యారంటుగా బాగుచేయుదుము. వేలకొలది రోగులు బాగుపడిరి. డాక్టర్లు కుష్ఠులపాలిటి కల్పతరువని సర్టిఫై చేయుచున్నారు.

డాక్టరు వి.యస్. శేషన్ యమ్.బి.హెచ్.,యమ్.డి. చర్మరోగ చికిత్సా నిపుణులు, సేలం, యీ క్రిందివిధముగా వ్రాయుచున్నారు.

"లక్ష్మి అండు కంపెనీవారి ఆశ్చర్యకుష్ఠరోగ నిర్మూలిని అను ఔషధము నా కుష్ఠురోగులకు వాడితిని. 30 దినములలో అద్భుతముగ గుణమిచ్చినది. ఆ మందువలన కుష్ఠురోగము పోయినపిమ్మట రోగి రక్తము పరీక్షచేయగా కుష్ఠు క్రిములేమియు లేవు లక్ష్మి అండు కంపెనీవారి మందు యిప్పటికాలపు మందులన్నిటిలో మిన్నయని సర్టిఫై చేయుచున్నాను."

పూర్తి వివరములకును, రూ శేట్లాగులకును, యీ దిగువ అడ్రసుకు వ్రాయుడు.

### లక్ష్మి అండు కంపెని, (రిజిష్టర్డు)
### కుష్ఠుఅండ్ సుఖరోగచికిత్సానిపుణులు.
### హొత్తేరు.ఆర్.యస్ పోష్టు.


Printer, Publisher and Editor— N. Venkatrama Naidu, Zamin Ryot Press Gandhi Chowk, Nellore.